ప్రజాశక్తి

Vol. 2, no. 115

(Apr. 30, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 115

(Apr. 30, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 30-4-47 బుధవారం [సంచిక 115

పోస్టర్లు అంటించినందుకు 4 గురు కమ్యూనిస్టులకు శిక్ష

జబ్బల్పూరు, ఏప్రిల్ 28

జబ్బల్పూరు మునిసిపల్ కార్మికుల సమ్మెకు సంబంధించిన పోస్టర్లు అంటించి, చట్టవిరుద్ధమని ప్రకటించబడిన సమ్మెకు ప్రోత్సాహం ఇచ్చారనే నేరారోపణ చేసి జబ్బల్పూరులో (సి. పి.) 4 గురు కమ్యూనిస్టులకు 6 నెలల చొప్పున కఠినశిక్ష విధించారు.

ఈ నలుగురు ప్రజారక్షణ చట్టం పేరిట ఇదివరకే ఖైదీలుగా వున్నారు.

గాంధీజీ ఢిల్లీప్రయాణం

పాట్నా, ఏప్రియల్ 28

గాంధీజీని నెహ్రూ ఢిల్లీకిఆహ్వానించాడు. గాంధీజీ ఏప్రియల్ 30 వ తేదీ బయలుదేరి ఢిల్లీ వెడతారు.

మే 1 వ తేదీ కాంగ్రెస్ వర్కింగుకమిటీ సమావేశానికి రావలసిందని కాంగ్రెస్ అధ్యక్షుడు గాంధీజీని ఆహ్వానించాడు.

సంస్థానాల పరిపాలనలో జోక్యం తీసుకోరట

రాజ్యాంగసభలో నెహ్రూ

నరేంద్రమండలితో రాజీకి సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

ఈరోజు రాజ్యాంగనిర్మాణసభలో పండిత నెహ్రూ సంస్థానాల కమిటీ నివేదికను ప్రవేశపెట్టగా సభ్యులు అంగీకరించారు. కార్యనిర్వాహణ కమిటీకి ఇద్దరు సంస్థాన ప్రతినిధులను తీసుకున్నారు.

తర్వాత గోపాలస్వామి అయ్యంగారు యూనియన్ అధికారాల కమిటీ నివేదికను ప్రవేశపెట్టారు. సంస్థాన ప్రతినిధులు, ఈగు ప్రతినిధులు లేరు కాబట్టి, ఈగు ప్రతినిధులు వచ్చే అవకాశం చాల తక్కువే ఉన్నప్పటికి అసలు దానిని అధికారరీత్యా తెలియ లేదు కాబట్టి ఈ నివేదికను ఆమోదించకుండా వాయిదావేశారు. అవసరమైతే వచ్చే సమావేశంలో అను బంధంగా ఒక నివేదికను తయారు చెయ్యాలని కూడ నిశ్చయించారు. సభను రేపటికి వాయిదా వేశారు.

చర్చా వివరాలు

ప్రథమంలో రాజేంద్రప్రసాదు ఉపన్యసించినతర్వాత (నిన్న పత్రికలో ఇచ్చాము) సంస్థాన ప్రతినిధుల పక్షంగా వి. యల్. మిత్ర ఉపన్యసించారు:

"వచ్చే సమావేశానికి మిగత సంస్థాన ప్రతినిధులు వస్తారని ఆశిస్తున్నాను. సంస్థానాలు భారతదేశం నుండి విడదీయరాని భాగాలు. స్వతంత్రంలో మాకూ భాగం కావాలి. చట్టనిర్మాణంలో మాకు భాగం కావాలి. బాధ్యతానిర్వహణలో తగినపాత్రను మేము నిర్వహిస్తాము."

శాంతం వహించాలట

బ్రిటిష్ పరిపాలనలో కొంత ఐక్యత వచ్చినా సంస్థానాలు కొన్ని కొత్తగా మధ్య యుగ పద్ధతిలో ఉన్నాయని, ప్రజా పరమైనవికొన్ని, కానివికొన్ని ప్రభుత్వాలున్నాయని చెప్పి ఓపికపట్టమని ప్రీతిబోధించాడు. ఈ నిరంకుశపాలన అలాగేఉండినా అవినిర తత్వంలోనే ఐక్యత కావాలని విచిత్రవాదం చేశాడు. "మీతోపాటు నడవాలనేఉన్నాం, కాని నడక నేర్పాలిగా ఉండాలి" అని ఈ నిరంకుశ సంస్థానాలు స్వతంత్ర పురోగతికి గుదిబండగా తయారవుతాయన్న యథార్థాన్ని బయట పెట్టాడు.

యూనియన్ బలిష్టంగా ఉండాలని, పాకిస్తాన్ ఉండరాదని అంటూ ఏదో చెప్పగానే సభ్యులు చప్పట్లు చరచారు. పాకిస్తాన్‌పై ద్వేషంతో ఈ నిరంకుశ ప్రతినిధికి చేతిలు కొట్టడం అర్థంలేదు.

పాణిక్కర్ (బికనీర్ దివాను) మాట్లాడుతూ తమతో రాజీచేసుకున్నందుకు రాయబారకమిటీని అభినందించాడు. "ఇప్పటికి రాజ్యాంగసభలో పాల్గొన్న సంస్థానాల [illegible] ఉంటుంది. ఇక పాల్గొంటామని ప్రకటించిన సంస్థానాల జనాభా కోటిదాకా ఉంటుంది. అంటే మొత్తం 9 కోట్ల 30 [illegible] సంస్థాన జనాభాలో దాదాపు నాలుగు [illegible] జనాభాగల్గ సంస్థానాలు రాజ్యాంగ [illegible] అన్నాడు. [illegible]

తర్వాత జయనారాయణవ్యాస్ (జోధపూర్-ప్రజామండలి) ఇలా మాట్లాడారు.

ప్రజలమధ్య ఆటంకాలుతొలగాలి

"సంస్థాన ప్రజలను బ్రిటిష్‌ప్రణాళిక మరచిపోయింది. తొలినుంచీ బ్రిటిష్ రాజ్యాంగ ప్రణాళికలన్నీ మమ్ము మరచి పోతున్నవి. ఈ సభలో ప్రజా ప్రతినిధులు వచ్చేట్టు ప్రయత్నించినందుకు సభ్యులకు వందనాలర్పిస్తున్నాను. సంస్థానప్రజలకూ, ఇతర భారతప్రజలకు మధ్యనున్న ఆటంకాలు పూర్తిగా శిధిలమవుతున్నవి."

నెహ్రూ ప్రసంగం

తర్వాత పండిత నెహ్రూ సంస్థానాల రాయబారకమిటీ నివేదికను సభలో ప్రవేశపెడుతూ ఇలా ఉపన్యసించాడు: (ఈ నివేదికను వేరుగా ఇస్తున్నాము.)

బ్రిటిష్ ప్రణాళికను అంగీకరించాము

"నరేంద్రమండలికమిటితో మేము సంప్రదించడంవల్ల చాల అంశాలు పరిష్కారమైనవి. మేము సంస్థానాధిపతుల అనుమానాలను, అపోహలను తొలగించడానికై తొలినుంచీ ప్రయత్నిస్తూ వచ్చాము. మేము చెప్పిన విషయాలు చాలవరకు ఈ సభలో పూర్వం చెప్పినవే. భారతదేశ రివల్లిక్కులో రాచరిక పద్ధతిలోని ప్రభుత్వాలుండ వచ్చునని నేను పూర్వమే చెప్పాను.

"ఇంకొకటి బ్రిటిష్ ప్రణాళికను మనం అంగీకరించి, దానిప్రకారమేపనిచేస్తున్నాము. భవిష్యత్తులో ఏం మార్పులు వస్తాయో, వాని నెలా మనం పరిష్కరించుకుంటామో మాత్రం నాకు తెలియదు.

వచ్చినారాకున్నా బలవంతంలేదు

"ఈ సభ అధికారాలెంతవరకు అన్నది ఇంకొకప్రశ్న. యూనియన్ అధికారాలెంతవరకో బ్రిటిష్ ప్రణాళిక స్పష్టంగా నిర్ణయించింది. అందుకు చెందని ఇతర విషయాలను అయాయూనిట్లు నిర్ణయించుకుంటాయి. యూనియన్ అధికారాలేవో తర్వాత వేరుగా చర్చిస్తాం. ఈసభలో చేరడమూ, మానడమూ అనేది కేవలం స్వేచ్ఛాపూర్వకమైనది.

"ఈ సభలో ప్రవేశించే కొన్ని ప్రాంతాలకు కొన్ని బాధ్యతలూ, కొన్ని సౌకర్యాలు కూడ వస్తాయి. రాకూడదని నిర్ణయించుకున్న ప్రాంతాలకు అవి రెండూ ఉండవు. కాని రానివారికీ, వచ్చినవారికీ మధ్య పెద్ద అగాథం ఏర్పడడం మాత్రం తప్పదు.

రాజులు ఉండవచ్చునట

"రాజులు ఉండడం వ్యక్తిగతముగా నా కిష్టంలేదు. ఈ రోజుల్లో రాచరిక పద్ధతి ప్రజాభిమతం కాదు. దానిరోజులు ముగిసిపోతున్నవి. కాని ఈ విషయంలో నా అభిప్రాయాలకు పెద్ద ప్రాముఖ్యత లేదు.

ఈసభ వాంఛితమేది అనేదే ప్రధానం. సంస్థానాల అంతరంగిక కోము అని పూర్వమే స్పష్టపరిచాం. అక్కడి పరిస్థితులను నిర్ణయించవలసినవారు సంస్థానప్రజలు. ఆవిషయము ఈసభలోరాదు. యూనియన్ సమస్యలు, ప్రధానహక్కులు మొదలైనవే మేము చర్చిస్తాము.

సరిహద్దులలో మార్పులు తప్పవు

"సరిహద్దులలో కొన్ని మార్పులు చేసుకోకతప్పదు. కాని, అది కేవలం సంస్థానాల సమస్యకాదు. చిన్న చిన్న ప్రాంతాలు వేరు వేరుగ ఏర్పడడం సరికాదు. రాష్ట్రాల విభజన సమస్యకూడా రాకతప్పదు. బెంగాలు, పంజాబురాష్ట్ర విభజనను గూర్చి చర్చలు బహిరంగంగా సాగుతున్నవి.

"సంస్థాన ప్రతినిధులు 93 గ్గురిని, ఏయే సంస్థానానికి ఎంతమందిని పంచాలన్న విషయమై త్వరలో సమాధానం కుదిరింది.

రాజీ ఏర్పడింతర్వాత దానిని అమలు జరపడంలో కొన్ని ఇబ్బందులు వచ్చాయి. ఏ గ్రూపులో తమ్ము చేరుస్తారో ఆ గ్రూపు ఏర్పడేవరకు ప్రతినిధులను పంపమని కొన్ని సంస్థానాలు అంటున్నవి. ఇవన్నీ త్వరలో పరిష్కారం కాగలవు.

ప్రత్యేకహామీలేవీ ఉండవు

"దేశంలో వేరు విచ్ఛిన్నకరశక్తులు పని చేస్తున్నవి. ఆవేశాలు, అసూయలు పెచ్చు పెరిగినవి. వీనికిలోనై 'ఆశయాన్ని' మనం వదలివేయరాదు. వాస్తవిక దృష్టితో మనం పనిచేయాలి రాయబారకమిటీ ఇదే దృష్టితో పనిచేసింది.

"ప్రత్యేక హామీలేవీ వుండవు. ఈ సభ ఇచ్చే వాగ్దానం స్వతంత్రాన్నిగూర్చిమాత్రమే. అది కూడా భారతీయుల శక్తిసామర్థ్యాలపై ఆధారపడివుంటుంది. సక్రమ మార్గంలో నెళ్ళకపోతే ఇదంతా కూలిపోవచ్చును. ఇన్నాళ్ళూ మనం పోరాటం ఏ హామీమీద ఆధారపడి సాగించాము? మనమేవో కలలు గన్నాము మనమనుకున్న రీతిగా ఆశయసిద్ధి కావచ్చు, లేదామరొక రీతిగాకావచ్చు. దీనికి మాత్రం హామీ ఏముంది? మనకు బాధలు తప్పవన్నదొక్కటే హామీ. భవిష్యత్తును మన మెలాగైనా ఎదుర్కొంటాం.

"రాజులుకూడ స్వతంత్ర భారతంలో, స్వతంత్ర పౌరులమనిపించుకుంటే చాలునని భావించుకొనేకాలం త్వరలోనే వస్తుంది. స్వతంత్రాన్ని సాధిస్తామని ఆశిస్తున్నాము. అందులో మీరూ చేరమంటున్నాము. ఉన్న సంగతేదో మా కమిటీ పక్షంగా చెప్పాము. దాచుకోవలసినదేమీలేదు."

11 గురు ఎన్నుకొనబడినవారు, 5 గురు నామినేటెడ్ సభ్యులు

ఈరోజు సభలో ప్రవేశించిన సంస్థాన ప్రతినిధులలోఎన్నుకొనబడిన వారెంతమంది, నామినేట్ చేయబడిన వారెందరు అని కమ్యూనిస్టు ప్రతినిధి సోమనాథలహరి ప్రశ్నించాడు. 11 గురు ఎన్నుకోబడినవారని, 5 గురు నామినేట్ చేయబడినవారని రాజేన్‌బాబు సమాధానమిచ్చాడు.

నెహ్రూ తీర్మానాన్ని సభవారు అంగీకరించారు.

యూనియన్ అధికారాలు

తర్వాత గోపాలస్వామి అయ్యంగార్, యూనియన్ అధికారాలకమిటీ నివేదికను ప్రవేశపెడుతూ (ఈ నివేదికను వేరుగా ఇస్తున్నాము) ఇలా ఉపన్యసించారు:

"ఈ నివేదికను జాగ్రత్తగా సభ్యులు పరిశీలించాలి. మా కమిటీ పూర్తిగా బ్రిటిష్ ప్రణాళికపెట్టిన హద్దులకు లోబడే పని చేయాలి. ఇప్పుడు మనసభలో లీగుసభ్యులు లేరు. వారు వచ్చే అవకాశమే ఉంటే ఈ నివేదికపై చర్చను వాయిదావేయడంమంచిది. వచ్చే సమావేశంనాటికి వారు వస్తారో,రారో అనిశ్చితంగా తేలిపోతుంది. కాబట్టి ఈసమావేశంలో ఈ నివేదికను అంగీకరించవలసి

ఉపసంఘాల నివేదికలు

యూనియన్ అధికారాల నిర్వచనం

సంస్థానాల రాజీ రాయబారాల సంగతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

సంస్థానాధీశుల రాయబార సంఘంతో చర్చించేటందుకై రాజ్యాంగసభ నియమించిన సంస్థానాల కమిటీ రిపోర్టు పండిట్ నెహ్రూ నేటిపుదయం రాజ్యాంగసభ ముందుపెట్టారు.

"సంస్థానాధీశుల ప్రతినిధులతో ఫిబ్రవరి 8, 9 తేదీలలో మొదటి పర్యాయం మాట్లాడాం. పెద్దసంస్థానాలు రాజ్యాంగ సభలో చేరబోవడంలేదనీ, జనవరి 20 నాడు నరేంద్రమండలి చేసిన తీర్మానంలో కోరిన విషయాలు స్పష్టం అయితేగాని వారు రాజ్యాంగసభలో చేరడం సమస్యే లేదనీ చెప్పారు.

(సంస్థానాల అంతరంగిక సమస్యలలో పైవారికి జోక్యం వుండరాదనీ, సార్వభౌమాధికారాలు యూనియను చెందక సంస్థానాధీశులకే చెందుతవనీ ఆ సభలో తీర్మానించారు - సం.)

"ఆ సమస్యలలో హెచ్చుభాగం సంస్థానాలతో సహా రాజ్యాంగసభ సమావేశం అయి చర్చించవలసిన వేననిమేముచెప్పాము. వానినిగురించి అధికారయుక్తంగా చర్చించే అధికారం లేక పోయినా వ్యక్తిగతంగా, స్నేహపూర్వకంగా చర్చించి, సంస్థానాధీశులకున్న సందేహాలను పోగొట్టుకోవచ్చునని చెప్పాము.

"చర్చలలో దిగువ సంగతులు స్పష్టపరిచాము.

సంస్థానాధీశులకు హామీ

"మంత్రివర్గరాయబారులప్రణాళికప్రకారం రాజ్యాంగసభలో ఇష్టవుంటేనే చేరవచ్చునని నా అభిప్రాయంగా తెలిపాము. సంస్థానాలలో రాజులపాలన వుండడానికి ఏమాత్రం అభ్యంతరములేదని చెప్పాము. దానికోసం పోము అని విస్పష్టంగా చెప్పాము. ఇంకభూభాగాల, పరిహద్దుల సవరణలనుగురించి రాజ్యాంగసభ తీర్మానించినప్పుడుసంస్థానాలనుద్దేశించి చేయలేదన్నాము. ఆర్థిక సమస్యలమీద, ప్రభుత్వ నిర్వహణ సౌకర్యాన్ని పురస్కరించుకొనిభూభాగాలమార్పు అవసరమైతేరెండుపక్షాలవారుసంప్రదించినిర్ణయించుకోవలసిందేగాని, పైవారు నెత్తినరుద్దరని చెప్పాము. ప్రస్తుతంలో అటువంటి పూనిక లేదన్నాము.

"సంస్థానాలకు రాజ్యాంగసభలో చేరడానికి, దూరంగా వుండడానికి హక్కుందనీ, వారు ఏ దశలోనైనా చర్చలలో పాల్గొనడానికి ఆటంకం వుండదనీ, నిర్బంధం లేదనీ చెప్పాము.

"కేంద్రానికిచ్చినవి తప్ప మిగతా అధికారాలు, విషయాలు సంస్థానాధీశుల చేతులలోనే వుంటాయనే మంత్రివర్గ ప్రణాళికను పూర్తిగా అంగీకరించామనిచెప్పాం. నరేంద్రమండలిలో లేని సంస్థానాధీశులతోను, మాతో చర్చించదలచుకొన్న సంస్థానాధిపతుల ప్రతినిధులతోను చర్చించకూడదన్న విషయాన్ని మాత్రం అంగీకరించజాలమన్నాము.

"ఈవిషయాలు నిరూపించినాక మాకమిటీ నప్పుచెప్పిన రెండు సమస్యలూ చర్చ ప్రారంభించాం. ప్రాథమికచర్చల అనంతరము సంస్థానాధీశులకు నిర్ణయించబడిన 93 స్థానాలను పంచడంవిషయంలోరాజ్యాంగ సభ కార్యదర్శులు, నరేంద్రమండలి కార్యదర్శులు చర్చించి ఆ సలహాలను మార్చి 1న జరిగే మా రెండు కమిటీలసమావేశానికి అందచేయాలని నిర్ణయించాం.

"ఈలోపున బరోడా రాజ్యాంగసభలో చేరుతానని సరాసరి రాయబారం పంపింది. వారికి 3 ప్రతినిధులను పంపమనీ, ఆ ప్రతినిధులు సంస్థాన శాసనసభ ప్రతినిధులమంది ఎన్నుకోబడాలనీ చెప్పాం.

"మరల మా రెండుకమిటీలు మార్చి1న సమావేశమైనాయి. మే 16 నాటి ప్రభుత్వ ప్రకటన రాజ్యాంగసభలో సంస్థానాధీశులు చేరడానికి ఆటంకం కలిగించడంలేదనీ ఫిబ్రవరి 20 ప్రకటనవలన కలిగిన మారిన పరిస్థితులనుగమనించి రాజ్యాంగసభఏర్పరిచిన యూనియన్అధికారాల కమిటీ, ప్రాథమిక హక్కులసలహాసంఘం మొదలగువానిలోను సహకరించమని కోరాము. కాని నరేంద్రమండలి నిర్ణయించనిదే తాము అలాని చేయలేమని వారు నిరాకరించారు.

ప్రజల స్థానాలకు దిగబీత

"తర్వాత రాజ్యాంగసభకు ప్రతినిధులనెన్నుకొనడం విషయమై చర్చించాము. ఉభయులమూ ఈ దిగువ అంగీకారానికి వచ్చాము. మొటికి 50 మందికి తక్కువగాకుండా సంస్థాన ప్రజాప్రతినిధులు ఎన్నుకోబడాలనీ, వారిని సంస్థానాలలో ఇప్పుడు శాసనసభలుగాని, అవిలేనిచోట [illegible] నిర్ణయించాలని [illegible] ఈ నిర్ణయాన్ని సంస్థానాధీశుల సభ [illegible] 2 నాడు ఆమోదించింది. కాశ్మీర్, హైదరాబాదులలో జరిగిన ఎన్నికలను ప్రజలు బహిష్కరించడంచేత అక్కడినుంచి ప్రతినిధులను ఎన్నుకొనడానికి కొత్త నిర్ణయం జరగాలని చెప్పాము. ఆ విషయం ఆ సంస్థానాలకు తెలుపుతామని [illegible] చెప్పారు.

"తర్వాత బరోడా, జయపూరు, జోధపూర్, కొచ్చిన్, బికనేర్లు రాజ్యాంగసభలో చేరనిర్ణయించి ప్రతినిధులను ఎన్నుకొన్నాయి. పాటియాలా, ఉదయపూర్, గ్వాలియర్ సంస్థానాలు కూడా రాజ్యాంగసభలో చేరబోతున్నాయని చెప్తామన్నారు." [illegible]

ఈ రిపోర్టుమీద పండిట్ నెహ్రూ, మౌలానా కలాం ఆజాద్, సర్దార్ పటేల్, గోపాలస్వామి అయ్యంగారు, [illegible]

కష్టజీవులంతా గాజుల్లంక పోరాటాన్ని బలపర్చాలి

కాల్పులపట్ల కార్మిక నాయకుల నిరసన రాష్ట్రమంతటా సభలు, ప్రదర్శనలు

కాకినాడ, ఏప్రిల్ 28

తూర్పు గోదావరిజిల్లా ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ. యస్. లాలాజీదాసు, చెలగెళ్ళ సీతారామయ్యగారిలా ప్రకటిస్తున్నారు:

"కృష్ణాజిల్లా గాజుల్లంకలో రైతులపై పోలీసుకాల్పులు జరిగాయన్నవార్త జిల్లాలో కార్మికవర్గాన్ని కదలించివైచింది.

"కాంగ్రెసు ప్రభుత్వం హయాంలో కష్టించే కార్మిక, కర్షకులకు కడుపునిండా తిండికోరడం చట్టవ్యతిరేకం అయిపోయింది. అధికారంలోకివచ్చి సంవత్సరము పూర్తి కాలేదు. రాష్ట్రమెుత్తంమీద, వందలకొంది ప్రజాసేవకులపై తీవ్రనిర్బంధాలు, కష్టజీవులైన బీద ప్రజాసామాన్యంపై పోలీసు కాల్పులు; లాఠీచార్జీలు మామూలైపోయాయి.

[illegible]

తమ స్వంత లంకలలో రెల్లును కోసుకొని బండ్లకెత్తి తోలుకుపోతున్న రైతులపై చల్లపల్లి జమీందారు ప్రోద్బలంవల్ల, కాల్పులకు కారకులైన పోలీసు అధికారులను, జమీందారి తొత్తులను వెంటనే అరెస్టుగావించి విచారణ ప్రారంభించాలి.

రాష్ట్ర ఎరుకలసంఘ కార్యదర్శి టెలిగ్రాం

చీరాల, ఏప్రిల్ 15

"గాజుల్లంక కాల్పులను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. కాల్పులపై బహిరంగ విచారణ జరపాలని కోరుతున్నాను" అని మద్రాసు ప్రధానమంత్రికి ఆంధ్రరాష్ట్ర ఎరుకల మహాసంఘ ప్రధానకార్యదర్శి శ్రీ రామేశ్వరం ... టెలిగ్రాం పంపారు.

పెందుర్రులో బహిరంగసభ

[illegible]

కొండపల్లిలో

[illegible]

రాష్ట్ర కూలీసంఘ నాయకుల ఖండన

[illegible]

వడాలిలో

[illegible]

నిడదవోలులో

[illegible]

వారిని శిక్షించాలనీ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతములలో జమీందార్లకూ, రైతులకూ జరుగుచున్న పోరాటములలో ప్రభుత్వం రైతుల హక్కులను గుర్తించాలనీ, కేసులను ఎత్తివేయాలనీ, జమీందారీ విధానమును రద్దు చేయాలనీ తీర్మానించారు.

ఇంకా యీ క్రింది గ్రామాల్లో బహిరంగ సభలు, తీర్మానాలు జరిగాయి.

కల్లపెనుమర్రు, బందరు, సుకర్లాబాదు, కంచుమర్రు, పడమట (బాలసంఘ సభ), నిమ్మగడ్డ, వందలపాక, వెల్లటూరు, రామి గానిపల్లె.

ఈ క్రిందివారు ప్రకటనలు పంపారు.

ఏలూరు తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కటిచి పెదకాశి, తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ అన్నే వెంకటేశ్వరరావు; తాలూకా మహిళాసంఘ అర్గనైజరు శ్రీమతి అన్నే అనసూయ, అమలాపురం తాలూకా యువజనసంఘ కార్యదర్శి శ్రీ వందూరి సుబ్బారావు, బెజవాడ తాలూకా యువజనసంఘ కార్యదర్శి శ్రీ నీరవు అప్పారావు, గుంటూరుజిల్లా యువజనసంఘ కార్యవర్గ సభ్యుడు శ్రీ వమిడిముక్కల రామయ్య, రెంటపాళ్ళ గ్రామ యువజనసంఘ కార్యదర్శి కె. రామారావు, బెజవాడతాలూకా వ్యవసాయ కూలీసంఘ కార్యదర్శి శ్రీ బోళ రాజ హరిదాసుగార్లు

మృతవీరులకు స్మారక చిహ్నం

యువజనకమిటీ నిర్ణయం

[illegible]

మజూరీల బోర్డులో ప్రాతినిధ్యం యివ్వాలి

సత్తెనపల్లి తాలూకాలో చేనేతసంఘ తీర్మానం

సత్తెనపల్లి, ఏప్రిల్ 20

[illegible]

తమ కష్టార్జితంతో పార్టీకి పేదల విరాళాలు

అనంతపురం జిల్లా కమ్యూనిస్టుకమిటీ నుండి యీ క్రింది లేఖ వచ్చింది:

ఈ జిల్లాలో పార్టీఫండువసూళ్లు చురుకుగా జరుగుచున్నవి. బుక్కపట్నంలో వసూలు చాల ఆదర్శప్రాయంగా చేయుచున్నారు. పార్టీ ఆఫీసునుండి 20, 30 మంది పార్టీ సభ్యులు, సానుభూతిపరులు బయలుదేరి వార్డు వార్డుకూ, ఇంటింటికీపోయి వసూళ్ళు చేయుచున్నారు. ప్రతియింటివారిదగ్గరా డబ్బు వసూలుచేయడమే. గాకుండా, ఆ యింటి ముఖ్యులను కూడ తమతో నిధి వసూళ్ళకు తీసికొనిపోవుచున్నారు. కడవటికి 150, 200 మంది గుమిగూడుతున్నారు. ఇందువెంట ఇంతవరకు జిల్లా పార్టీ ఆఫీసుకు వచ్చిన మొత్తం వసూళ్ళను పంపుతున్నాము.

ముందుప్రకటించిన మొత్తం	1520	4	0
పెనుకొండ తాలూకా			
బుక్కపట్నం	320	12	0
ఉరవకొండ	100	0	0
తాడిపత్రి తాలూకా			
చీములవాగుపల్లి	150	0	0
అనంతపురం తాలూకా			
అనంతపురం	3	0	0
గుర్జాలపల్లి రైతులు	7	0	0
తిమ్మంపేట	6	0	0
13.4.47 వరకు మొత్తం వసూళ్ళు			
	2107	0	0

కృష్ణా జిల్లా

నందిగామ తాలూకా	1663	3	3
బెజవాడతాలూకా	1446	4	0
గుడివాడ తాలూకా	1063	8	0
బుడుగుల్లపల్లి హరిజనులు	10	0	0
యక్కల వెంకయ్యగారి (కప్పలదొడ్డి) కుమారుని వివాహసందర్భంలో	15	0	0
కల్లపెనుమర్రు	380	0	0
దేవినేని సత్యనారాయణ, మగుని వివాహసందర్భంలో	20	0	0
పెదపూడిలోని వివాహసందర్భంన	20	0	0
కప్పలదొడ్డి గ్రామరైతులు	30	0	0
యక్కల చంద్రశేఖరరావు జగన్నాథరావుల వివాహాలలో	15	0	0
దేవరకోటలో కొల్లూరి బాపయ్యగారి కుమారుని వివాహంలో	11	0	0
ముదుమూరు	50	0	0
మన్న	110	4	0
కుంబావారి కండ్రిక	22	0	0

పశ్చిమగోదావరి

ఏలూరు	350	8	0
దెందులూరు	1000	0	0
కొర్యాల రామారావు (కొందేపాడు) పెండ్లికి	6	0	0

గుంటూరుజిల్లా

శ్రీపతి పండితారాధ్యుల రామలింగం అయ్యవారు (యీమని) కుమార్తె వివాహంలో	116	0	0
యీ రెడ్డియ్య వివాహంలో	4	0	0
కొల్లిపర వ్యవసాయ కూలీల బుర్రకథదళం	20	0	0
తాడికొండ శివారు బడీపురం	453	6	0

నెల్లూరు జిల్లా

నెల్లూరుజిల్లా వసూళ్ళు	181	6	0
కోవూరు తాలూకా	331	2	8

విశాఖ జిల్లా

అనకాపల్లి పట్నం	52	0	0
అల్యూమినియం కార్మికులు	166	0	0
మాలపేట	35	0	0
మొదళ్ళవలసలో సానుభూతిపరుడు	10	0	0
ఇద్దరు విశాఖపట్నం కార్మికులు	15	0	0
మొదలవలస సీతారాం వివాహ సందర్భంలో	216	0	0
ఒక సానుభూతిపరుడు	50	0	0

తూర్పుగోదావరి

మోపాద సీతమ్మగారు (రాజమండ్రి) 30 తులాల వెండి తోడాలు.			
కాకినాడ చుట్టలకార్మికులు (4500చుట్టలు చుట్టిన డబ్బు)	5	11	0

కర్నూలుజిల్లా

పెనుగోడు	205	0	0

ఎర్రమఠం	100
వందికొట్కూరు	75
ఇతర గ్రామాలు	221

పార్టీ నా త్రాగుడు మాన్పించింది

పార్టీ నిధికి పది రూపాయలు ఇస్తూ, అనకాపల్లి కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శికి ఒక పేద కార్మికుడు యీ క్రింది వ్రాశాడు:

"నేను పేదవాడిని. పదిహేను సంవత్సరాలుగా బర్మాలో కార్పెంటరుగా వుంటూ ... ఆరునెలలక్రితమే తిరిగివచ్చాను. ... ఇక్కడ 4 నెలలనుండి పార్టీతో సంబంధం ఏర్పడింది. ఇప్పుడు త్రాగుడు మానివేశాను.

నన్ను బాగుపర్చిన పార్టీకి నా ప్రాణాన్నైనా అర్పించడానికి సిద్ధంగావున్నాను. ... విరాళంగా యీ కొద్దిమొత్తమైన పదిరూపాయలనూ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ... బర్మాలో కూడా కమ్యూనిస్టుపార్టీ ... కోసం పాటుపడడం చూశాను. ... పార్టీలో చేర్చుకుని, నాసేవనుకూడా దేశానికి ఉపయోగపడేటట్లు చేయమని కోరుతున్నాను."

ఆడారి ఆదినారాయణ,
అనకాపల్లి, కూలిపేట.

ఒకనాటి వ్యతిరేకి విరాళం

నేను ఇంతకాలంనుండి మన దేశానికి కాంగ్రెస్ ద్వారానే స్వరాజ్యం వస్తుందని ... ఇతర పార్టీలపట్ల ద్వేషం, ముఖ్యంగా కమ్యూనిస్టుపార్టీ గవర్నమెంటు ... విశ్వసించి గత ఎన్నికల్లో కాంగ్రెస్ ... యూనియన్ కార్యకర్తలా పాటుపడ్డాను. ... మావూరు పోలింగువద్ద కమ్యూనిస్టులనుద్దేశించి అనరాని మాటలన్నాను. ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినతరువాత ... ప్రజలకు జరిగిన అన్యాయాన్ని చూశాను. ... ఈనాడు దేశ స్వాతంత్ర్యానికి సరియైన మార్గం కమ్యూనిస్టులు ఇచ్చే కార్యక్రమం తప్ప మరొకమార్గం లేదని ... గుర్తించాను. ఇకనుండి నా శాయశక్తులా కమ్యూనిస్టు పార్టీకి సహకారం చేస్తానని శపథం చేస్తూ, ప్రస్తుతం నాలుగురూపాయలు పార్టీ నిధికి ఇస్తున్నాను.

సంగీతం వీర్రాజు
కొమరగిరిపట్టణం, అమలాపురంతాలూకా

గ్రామ కాంగ్రెసు కోశాధికారి విరాళం

గుంటూరుజిల్లా, నుద్దపల్లి

సుందరయ్యగారి 3 లక్షలరూపాయల పార్టీఫండు పిలుపువిన్నాను. గ్రామ పార్టీకార్యదర్శి నా వద్దకువచ్చి పార్టీఫండు అడిగినాడు. నా శక్తినిబట్టి 5 రూపాయలు పార్టీఫండు ఇచ్చుచూ యీ క్రింది సందేశమును కూడ ఇచ్చుచున్నాను.

కాంగ్రెసు ఎన్నికలలో ఎన్నిక ప్రణాళిక ప్రకారం, ప్రతివోటూ కాంగ్రెసుకే ఇవ్వవలసినదిగా రాత్రింబగళ్ళు ప్రచారంచేసి మాకోటి రైతుబిడ్డలం. పవిత్రమైన కాంగ్రెసును గెలిపించితిమి. మంత్రిపదవులలోకి వెళ్ళినవాయకులు ఎన్నికప్రణాళికను మట్టిపాలుచేసినారు. పాత కమ్యూనిస్టులమీద అర్డినెన్సులు, అరెస్టులు, సామ్రాజ్యవాదంతో రాజీసంధి. ఇవన్నీ సిగ్గుచేటు. హిందూ - ముస్లింప్రజా సామాన్యం ఐక్యతా కార్యక్రమంతో, మీ విప్లవ కార్యక్రమమే సామ్రాజ్యవాదులను పారదోలే కార్యక్రమమని, దేశసౌభాగ్యమనే వుద్దేశముతో నావ్వల్ప కానుకను అంగీకరించవలసినదిగా కోరుచున్నాను.

మట్టుపల్లి రామయ్య,
గ్రామకాంగ్రెసుసంఘ కోశాధికారి

జమీందారీలలో జలాధారాలు మరమ్మతుకు రైతులే పూనుకోవాలి

గన్నవరం, ఏప్రియల్ 28

... తాలూకా 4 వ రైతుమహాసభ ... జరిగినది. 28 గ్రామములనుండి 45మంది ప్రతినిధులు వచ్చారు. ... సమావేశములో యీ క్రింది తీర్మానములు చేయబడి, రాత్రి బహిరంగసభలో ఆమోదింపబడినవి. (1) ... కాల్పులకు గురియైన కుటుంబములకు పరిహారంయిచ్చి కాల్పులకు కారకులైన పోలీసులను శిక్షించాలి. (2) ప్రజారక్షణ చట్టం రద్దుచేయాలి. రైతులు-కూలీలను ... తమను పీడించే జమీందారీ, పెట్టుబడి వర్గాలని తొలగించుకొనుటకు, ... బ్రిటిషు సామ్రాజ్యవాదాన్ని ... [illegible]

హిందూస్థాన్ మజ్దూర్ సంఘ సర్క్యులర్ కార్మికోద్యమాన్ని భగ్నం చేయడానికే

పెట్టుబడిదార్ల పద్ధతిని అనుసరించవద్దు

కాంగ్రెసువాదులకు రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ హెచ్చరిక

బెజవాడ, ఏప్రిల్ 27

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్, కార్యదర్శి మాకినేని రంగారావుగారిలా ప్రకటిస్తున్నారు:

సర్దార్ వల్లభాయి పటేల్ నాయకత్వాన నడుపబడుతున్న హిందూస్థాన్ మజ్దూర్ సేవక సంఘం, ప్రత్యేకకేంద్ర కార్మిక సంస్థను ఏర్పాటు చేయుటకు ఢిల్లీలో మే 3, 4 తేదీలలో ఒక సమావేశాన్ని జరుపుతుందని ప్రకటింపబడింది. కాంగ్రెస్ యొక్క కార్మిక సిద్ధాంతాల ననుసరించి పనిచేస్తున్న కార్మిక సంఘాలన్నీ, ఈ ప్రత్యేకకేంద్ర సంస్థతో అనుబంధించబడాలని కూడా ప్రకటించబడ్డది.

ఈ దోపిడీ శక్తులు తమ దోపిడీవిధానానికీ, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మికుల ఐక్యమాన్ని ఏవిధంగానయినా నాశనంచెయ్య చూస్తారు. దీనికిగాను కార్మిక సంఘాలలో, మొత్తం కార్మికోద్యమంలో తమ ఏజంటుల ద్వారా పోటీ సంఘాలను స్థాపింపచేసి, చీలికలను కలిగించేందుకు కృషి చేస్తారు.

సామ్రాజ్యవాదుల పెంపుడుయినరాయిస్టులు లోగడ పోటీ కార్మికసంస్థను ఏర్పాటుచేసినట్లుగా, కాంగ్రెస్‌నాయకులు కార్మికసంస్థను ఏర్పాటుచెయ్యాలి అనుకోవడం కార్మికోద్యమాన్ని పోటీసంఘాలద్వారా మతకలహాల ద్వారా, నాశనముచెయ్య చూస్తున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదులు, ఇతర పెట్టుబడిదారులకు ... తప్ప మరేమీకాదు. ...

కాంగ్రెసు కార్యదర్శి హుకుం

ఈ సమావేశ విషయమై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శంకరరావు దేవ్‌గారు, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలకు ఒక సర్క్యులర్ పంపినారు ...

[illegible]

మునగాల జమీందారు అక్రమ చర్యలు

పరగణా రైతుల తీర్మానాలు

మునగాల, ఏప్రిల్ 20

[illegible]

కొల్లేటి ప్రాంతంలో కూలిరైతుల కష్టాలు

[illegible]

50 వేల రూపాయల నగలు పట్టుబడింది

రాయదుర్గం మార్వాడీవర్తకుల పరాభవం

రాయదుర్గం, ఏప్రిల్ 24

రాయదుర్గంలో దాదాపు 2500 మగ్గాలు వున్నాయి. వీటిలో ఎక్కువగా బోగసు మగ్గాలు మార్వాడీవర్తకులు వుంచుకొని నూలు బ్లాకుమార్కెట్టులో అమ్ముకొంటూ కూలీ నేతపనివాళ్లను తొలగించుతున్నారు. వీరికి యారన్ డీలర్లు మద్దతు ఇస్తున్నారు.

ఆకస్మికంగా జిల్లా కలెక్టరు కె. యన్. అనంతరామన్‌గారు, బళ్ళారి ఐ. ఎ. టి. సి. చేనేత కార్మిక నాయకుడు విస్పాడిగార్లు మార్వాడీవర్తకుల ఇండ్లు సోదాచేయగా దాదాపు 500 బోగసు మగ్గాలు బయటపడినవి. 50 వేలరూపాయలనూలు వంటఇంటిలో పెరటిలో దాచినది పట్టుబడినది. దీనితోపాటు అక్కడక్కడా సారాయి సీసాలు, దాచిన ధాన్యం కూడా దొరికినవి.

22 తారీకున బహిరంగంగా 8000 మంది ప్రజల యెదుట ప్రతిమార్వాడీవర్తకుని బహిరంగంగా విచారించి, ప్రజలను తమ అవినీతిచేత యేలా బాధ పెట్టుచున్నారో చూపారు. యారన్‌డీలర్లుచేసే దుండగాలను అందరి ఎదుటా విచారించి బాగా చీవాట్లు పెట్టారు. 19 ప్రాసిక్యూషన్లు చేయబడినవి.

రాయదుర్గం కాంగ్రెసువాది, వకీలు ... [illegible]

వి. డబ్ల్యు. ఇన్స్పెక్టరు లంచగొండితనం

రైల్వే అధికారుల లాలూచీ

[illegible]

రాష్ట్రంలో పలుచోట్ల అగ్నిప్రమాదాలు

మన రాష్ట్రంలో పలుచోట్ల విరివిగా అగ్నిప్రమాదాలు జరుగుతున్నవి. ప్రజలకు అపారమైన నష్టం కలుగుతున్నది. ఎండలు ముదిరినకొద్దీ యీ ప్రమాదాలు ఇంకా ఎక్కువ అవుతాయి. వీటివల్ల ఎక్కువగా నష్టపోయేది పేదలైన రైతు కూలీలు. ప్రతి వస్తువుధరా విపరీతంగా పెరిగిపోయిన యీ రోజుల్లో, ఇటువంటి ప్రమాదాలు సంభవించకుండా ఎంతో జాగ్రత్తపడాలి. అగ్ని ప్రమాదాలు రాకుండా అపడానికి, వచ్చినప్పుడు వాటిని ఎదుర్కొవడానికి 16—3—47 'ప్రజాశక్తి'లో ఆంధ్రరాష్ట్ర యువజనసంఘం ఒక సూచన ఇచ్చింది. ఆ వ్యాసాన్ని చదివి ప్రమాదం సంభవించినప్పుడు అమలుపరచను ఆచరణలో పెట్టాలి.

ప్రస్తుతం ప్రభుత్వ అగ్నిమాపకదళోద్యోగులు, యితర నిరంకుశోద్యోగులవలెనే, బాధ్యతగా పనిచేయడంలేదు. ఈ ప్రమాదాలు ప్రజలు ఆస్తిపాస్తులకు ప్రాణాలకు సంబంధించినవని గుర్తించి బాధ్యతగా పని చేయాలి. నష్టపడినవారు ఇల్లువేసుకోవడానికి ప్రభుత్వం సహాయం చేయాలి. (సం)

మొగల్రాజపురంలో

మొగల్రాజపురం, ఏప్రిల్ 28

[illegible]

తెనాలిలో కార్మికులకు నష్టం

తెనాలి, ఏప్రిల్ 25

[illegible]

మాలపల్లి దగ్ధమైంది

[illegible]

హరిజనులకు నష్టం

[illegible]

హరిజన హాస్టలు తగలబెట్టారు

[illegible]

నైజాం కమ్యూనిస్టుసభ్యుల రాజీనామా అంతర్యం

జన్మభూమి అబద్ధప్రచారానికి జవాబు

నైజాం కమ్యూనిస్టుకమిటీ ఇలా ప్రకటించుతోంది:

ఏప్రిల్ 23 వ తేదీ 'జన్మభూమి' పత్రికలో, 16 మంది పార్టీ కార్యకర్తలు రాజీనామా ఇచ్చినట్లు ఒకవార్త పడింది. దేవళ్ల కామనాథంగారు కూడ రాజీనామా ఇచ్చినట్లు పడింది. ఇది శుద్ధాబద్ధం. మొత్తం ఎనిమిది మంది మాత్రమే రాజీనామాలిచ్చారు. వీరు:

(1) పెరవలి వెంకటరమణయ్య (2) పెండ్యాల సత్యనారాయణ (3) కె. లక్ష్మీ నరసింహారావు (4) వేదనూరి జగన్నాధరావు (5) సర్వా దుర్గాప్రసాదరావు (6) గండి మల్లికార్జునరావు (7) దాశరధి కృష్ణమాచారి (8) రాజారాం.

వీరిలో దుర్గాప్రసాదుగారు తమ రాజీనామా ఉపసంహరించుకొన్నారు. వారి ప్రకటన క్రింద ప్రచురించుతున్నాం.

దాశరధి కృష్ణమాచారి రాజాధాంగారలు అనారోగ్య కారణాలవల్ల, పనిచేయలేమని, తాము సానుభూతిపరులుగా వుంటామని తెలియజేశారు.

దుర్గాప్రసాదరావుగారి లేఖ

ఇల్లెందు, ఏప్రిల్ 20

గత 8 మాసములనుండి వరంగల్ జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం సరిగా సాగనందున నాకు పార్టీతో సరియగు సంబంధం లేకుండా పోయినది. నాలాకా పనిలో విస్తృత ఏర్పడినది. ఈ పరిస్థితులలో శ్రీ పెరవలి వెంకటరమణయ్యగారు నాతో ప్రస్తుతం నైజాం ప్రభుత్వం కమ్యూనిస్టుపార్టీపై సాగించుతున్న నిర్బంధ విధానంవల్ల కమ్యూనిస్టులు కాంగ్రెసులో చేరి దానిని బహిరంగ సంస్థగా ఉపయోగించి పనిచేస్తేనే వుద్యమం ముందుకు పోతుందని అన్నారు. ఈ పాలసీ ఇతరత్రా వారి అభిప్రాయాలతో పార్టీ ఏకీభవించక పోవుటచే తాము రాజీనామా పెట్టి కాంగ్రెసులో చేరి పనిచేయ నిశ్చయించుకున్నానని అన్నారు. కాని పార్టీ వ్యతిరేకంగా అవలంబించనని చెప్పినారు. పై కమిటీలతో సంబంధంలేక సరియైన మార్గం తెలియకున్న పరిస్థితులలో పార్టీనుండి రాజీనామా పెట్టి కాంగ్రెసులో చేరి పనిచేయాలని అనుకున్నాను.

కాని రమణయ్యగారు వివిధపార్టీసభ్యుల వద్ద వివిధ వివాదాలు ప్రచారంచేసి, వారిచే రాజీనామా పెట్టించి కమ్యూనిస్టుపార్టీని బలహీనపరుచుటయే ప్రధానంగా పెట్టుకున్నారు. వారి ఈ విచ్ఛిన్నకర పంధావల్ల, నాకు తరువాత తెలిసిన పరిస్థితులవల్ల, నాపై నిర్ణయం సరియైనదిగాదని, దానివల్ల పార్టీకి, దేశానికి నష్టమని భావిస్తున్నాను.

"అందుచే నేను వెనుకటివలె పార్టీకార్యక్రమం ప్రకారం ప్రజాసేవచేయు నిశ్చయించుకున్నాను.

సర్వా దుర్గాప్రసాదరావు.
ఇల్లెందు 20—4—47.

బ్రతిపాండ్రలో నైజాంవాసి అరెస్టు

జగ్గయ్యపేట, ఏప్రిల్ 27

నల్లగొండజిల్లాలో మిలిటరీ దాడులు జరుగుచున్న సందర్భంలో ఇచటికివచ్చి, బంగారంపని చేసుకొంటున్న కంచనపల్లి వాస్తవ్యులు విశ్వనాధాచారిగారిని 24వ తేదీ రాత్రి 8 గంటలవేళలకు అరెస్టుచేశారు. నల్లగొండ సి. ఐ. డి., ఒక సైన్యపికెట్, మరిద్దరూ అరెస్టుచేసి జగ్గయ్యపేట పోలీసు స్టేషను అప్పగించారు. అరాత్రి అంతా, ఆయన స్నేహితులను చూపించమని కొడతామని, చంపుతామని బెదిరించారు.

రాత్రి 12 గంటలవేళ ఆచారిగారిని, తన స్నేహితులను చూపవలసిందని ఊరంతా త్రిప్పారు. కాని ఎవరూ దొరకలేదు. 25 ఉదయాన తెల్లవారులో తిప్పారు. తిరిగి 26 న జగ్గయ్యపేట తీసుకువచ్చి మార్యాపేట తీసుకువెళ్ళారు.

బ్రిటిష్ ఆంధ్ర ప్రాంతంలో నైజాం ప్రభుత్వం నిరాఘాటంగా అరెస్టులు సాగించుతూ, దౌర్జన్యాలు సాగించుతూంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఊరుకోవడం అమానుషం. పైగా బ్రిటిష్ పోలీసులు పూర్తిగా ఇందుకు తోడ్పడుతుండటం మరింత ఘోరం. ఆంధ్ర ప్రజానీకం అంతా తమ తెలంగాణా సోదరులకు జరిగే ఈ అన్యాయంపై తీవ్రంగా ఆందోళన చేయాలి.

ఫాసిస్టు స్పెయిన్‌లో అమెరికా మిలిటరీ కేంద్రాలు

మాస్కో, ఏప్రియల్ 26

ఫాసిస్టుస్పెయిన్‌లో అమెరికా అనేక మిలిటరీ కేంద్రాలను నిర్మించుకుంటూందని విలువయిన వదంతులున్నట్లు ఒకహాలెండు పత్రిక ప్రకటించింది. ఈవార్తను మాస్కో రేడియో ప్రసారించింది.

మాడ్రిడ్, బార్సిలోనా, బిల్బావో, వాలెన్షియా, సెవిల్లా మొదలైన ముఖ్యనగరాలన్నిటివద్దా, అమెరికా పద్ధతుల్లో పెద్దపెద్ద విమాన కేంద్రాలు నిర్మించబడ్డాయని మాస్కో రేడియో తెలిపింది. యుద్ధ విమానాలూ, మిలిటరీ మోటారుకార్లు, లారీలు, శత్రు విమానాలను పడగొట్టడానికి ఉపయోగపడే రాడార్ యంత్రాలూ, ఉత్తరాఫ్రికా నుండి స్పెయిన్‌ను చేరుతున్నాయని ఈ ప్రకటన తెలిపింది.

ఉత్తరాఫ్రికాలోని మిత్రరాజ్య మిలిటరీ నిలవల్లో నుంచి ఈ సప్లయి జరుగుతూంది.

(1 వ పేజీ తరువాయి)

యూనియన్ అధికారాల కమిటీ నివేదిక

రాజ్యాంగసభలో గోపాలస్వామిఅయ్యంగారు ప్రవేశపెట్టిన యూనియన్ అధికారాల కమిటీ నివేదికలోని అంశాలను ఈ క్రింద ఇస్తున్నాము.

"బ్రిటిష్ ప్రణాళికలో యూనియన్ క్రింద రక్షణ, విదేశాంగ, రవాణాశాఖలు ఉండాలని నిర్ణయించారు. అందులో ఈ క్రిందివి చేరతాయని మా అభిప్రాయం.

రక్షణశాఖ

"రక్షణలో యూనియన్, రాష్ట్రరక్షణ, అందుకుతగిన సన్నాహాలు, యుద్ధనిర్వహణ కార్యాలు, తర్వాత సేనను ఉపసంహరించడం. అంతేకాక ఈ క్రింది అంశాలుకూడ రక్షణశాఖ క్రిందికి వస్తాయి.

(1) సైనిక, నౌకా, వైమానిక దళాల సమీకరణ, శిక్షణ, పోషణ. యూనియన్ రక్షణకై వాని వినియోగం, యూనియన్ చట్టాలు అమలుజరపడం, ఇప్పుడు సంస్థానాలలో ఉన్న సేనలపై కంట్రోలు (2) మిలిటరీ పరిశ్రమలు, (3) నౌకా విమాన, మిలిటరీ కర్మాగారాలు (4) కంటోన్మెంటులపై పాలనాధికారాలు, (5) ఆయుధాలు, మందుగుండు సామానులు, (6) పరమాణుశక్తి, ఖనిజ సంపద.

విదేశాంగశాఖ

"విదేశాంగ శాఖలో ఈ క్రింది అంశాలు చేరుతాయి:

(1) రాయబారుల వ్యాపార ప్రతినిధుల నియామకం, (2) మిత్రరాజ్య సమితి, (3) అంతర్జాతీయ సంస్థలలో ప్రాతినిధ్యం, (4) యుద్ధం, శాంతి, (5) విదేశాలతో సంధులు, (6) విదేశ వ్యాపారం, (7) విదేశ రుణాలు, (8) విదేశ పౌరులకు పౌరహక్కులివ్వడం, తొలగించడం, (9) పాస్‌పోర్టులు, (10) విదేశహక్కులు, (11) సముద్రాంతరాలలో విమాన మార్గాల్లో చేసే నేరాల శిక్షలు, (12) యూనియన్‌లో చేర్చుకోవడం, తొలగించడ, (13) ఎగుమతి దిగుమతులు పన్నులు.

రవాణాశాఖ

"రవాణాశాఖలో ఈ క్రింది అంశాలుంటాయి. (1) విమానాలు, (2) సముద్ర మార్గాలు, (3) నౌకామార్గాలు (4) రంతిరేవులు, (5) ఇవి అయా ప్రాంతాల చేతుల్లో ఉంటే తర్వాత చేసుకున్న సంధిప్రకారం నడవాలి. కాని వీనికిచెందిన చట్టనిర్మాణం యూనియనదే. యూనియన్ టెలిఫోన్, వైర్లెస్, రేడియో మొదలైనవి.

"(6) యూనియన్ రైల్వేలు, మిగత అన్నిరైల్వేల రక్షణ, రేట్లు, స్టేషన్లు, సర్వీసులు, రైల్వేపాలన బాధ్యత (7) నౌకలు, షిప్పింగు (7) ప్రధానమైన రేవులు (9) విమానాలు, విమానాశ్రయాలు (10) లైట్ హౌస్‌లు (11) విమాన, నౌకా ప్రయాణీకుల వ్యవహారాలు.

యూనియన్ ఆర్థికహక్కులు

"పై శాఖల పరిపాలనకు అవసరమైన డబ్బుమరాబట్టడానికి యూనియన్‌కు హక్కున్నదని బ్రిటిష్ ప్రణాళిక తెలుపుతున్నది. అందువల్ల ఆ అధికారాలను ఈ క్రింద ఇస్తున్నాము.

(1) సుంకాలు, ఎగుమతి పన్నులు (2) ఎక్సైజు పన్నులు (3) పెట్టుబడిపన్నులు (4) వ్యవసాయేతర ఆదాయపుపన్నులు (5) భూమితప్ప మిగత ఆస్తులపై పన్నులు కంపెనీల పెట్టుబడిపై పన్నులు (6) మరణ సుంకాలు (భూమిలక్షిపై మినహా) (7) భూమి మినహా మిగత ఆస్తులపై సుంకాలు.

"పరిశ్రమాభివృద్ధి సంస్థానాలలోను బ్రిటిష్ ఇండియాలోను అనేక విధాలుగా ఉన్నది. ఇప్పుడు కొన్నివిషయమై సంస్థానాలకు భారత ప్రభుత్వానికీ మధ్య కొన్ని ఒడంబడికలు ఉన్నవి. కాబట్టి ఒకేరకమైన పన్నులరేటు నిర్ణయించడం కష్టం. ఒక నిర్ణీతకాలంవరకు ప్రత్యేక ఒడంబడికల ద్వారా ఈ పన్నులు ఏర్పరచాలి.

ఇతర అధికారాలు

"ఇవి కాక మిగత సహజసిద్ధంగా యూనియన్‌కు ఈ క్రింది అధికారాలుండాలి.

(1) యూనియన్ న్యాయశాఖ (2) యూనియన్‌కు అవసరమయ్యే ఆస్తులను స్వాధీన పరుచుకునే హక్కు (3) పరిశోధన (4) ఆదాయ లెక్కలు (5) యూనియన్ అధికారాలకు చెందిన శాసన ధిక్కారణ నేరాల విచారణ (6) విచారణలు, సర్వేలు, లెక్కలు (7) యూనియన్ ఉద్యోగాలు (8) యూనియన్ కార్యకలాపాల తగాదాల తీర్పులు (9) రిజర్వు బాంకు (10) యూనియన్ ఆస్తి, అందుపైవచ్చే ఆదాయం వగైరాలు."

ఇవికాక బీమా, కంపెనీ బాంకు చట్టాలు, ప్లాంటింగు, చారిత్రకస్థలాలు, కొలతలు తూనికలు కూడ యూనియన్ అధికారాల క్రిందకి రావాలని కమిటీ సిఫారసుచేసింది. మిగత కొన్ని అంశాల విషయంలో యూనియన్, రాష్ట్రాలు చేసుకున్న ఒడంబడిక ప్రకారం సమష్టిపాలన క్రింద ఉండాలని కూడ కమిటీ నివేదికలో ఉన్నది.

తమ వాంఛను ఇతరు[లపై] రుద్దడానికి ప్రయత్నించ[...]

మాస్కో సమావేశంలో బ్రిటన్, అమె[రికా] ప్రవర్తనపై 'ఇజ్వెస్తియా' వ్యాఖ్య[...]

మాస్కో, ఏప్రిల్ 27

మాస్కోలో జరిగిన విదేశాంగమంత్రుల సభలో చాల ముఖ్యమైన నిర్ణయాలుకొన్ని జరిగాయనీ, శాంతియుత జర్మన్ రాజ్యాంగ నిర్మాణానికి అవాక పునాది రాయి అవి వేసియని ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' ఈవేళ వ్యాఖ్యానించింది.

"లోగడ క్రిమియా, పోట్స్‌డాం సమావేశాల్లో అగ్రరాజ్యాలుచేసిన సమిష్టి నిర్ణయాలను రద్దుచేయడానికి కొందరు ప్రతినిధులు ప్రయత్నించారు. ముఖ్యంగా అమెరికా ప్రతినిధివర్గమూ, కొంతవరకు బ్రిటిష్ ప్రతినిధులూ ఈ ప్రయత్నాలు చేశారు.

"ఇదివరకు ఏ రాజకీయ సంప్రదింపుల్లోనూ ఇంత ప్రధాన సమస్యలనూ, చిక్కు సమస్యలనూ చర్చించలేదు; పరిష్కరించలేదు. కాబట్టి, ఇవి ఇప్పుడు త్వరగా పరిష్కారం కావాలంటే సాధ్యంకాదు.

"ప్రధాన సమస్యలన్నీ ఒక్క సమావేశంలోనే పరిష్కారం కాలేకపోవడం సహజమే" అని 'ఇజ్వెస్తియా' రాసింది.

బ్రిటన్ అమెరికా ప్రతినిధుల ప్రవర్తన

"మాస్కోసమావేశం ఇంతకన్నా ఎక్కువ ప్రయోజనకారి అయేదే. కాని, కొంతమంది ప్రతినిధులు, ఇదివరకే జరిగిన నిర్ణయాలను కుదించేసి, ఆ అంశాలన్నిటినీ తిరిగి చర్చకుతేవాలని ప్రయత్నించ[...] జరుగలేదు. జర్మనీ విషయంలో క్రిమియా, పోట్స్‌డాం నిర్ణయాలనుతప్పనిసరిగా అమలు జరపాలి అన్న సమస్యమీదనే ముఖ్యంగా అభిప్రాయభేదాలు కలిగాయి. అగ్రరాజ్యాలు సమిష్టిగా చేసిన ఈ నిర్ణయాలను తుచ తప్పకుండా అమలుజరపాలి అని సోవియటు ప్రతినిధులు పట్టుబట్టారు. వాటిని రద్దు చేయడానికి అమెరికా బ్రిటనులుచేసిన ప్రయత్నాలను ప్రతిఘటించారు.

"అంతేకాదు. సమిష్టి నిర్ణయపద్ధతిని విసర్జించి, అమెరికా, బ్రిటనులు, సహజ సామ్రాజ్యవాద ధోరణిలో, తమకుతోచిన నిర్ణయాలను ఇతరులపై రుద్దడానికి ప్రయత్నించాయి," అని 'ఇజ్వెస్తియా' వ్యాఖ్యానించింది.

కూడా కొంత యుద్ధనష్టపరిహారం చాలని సోవియటు కోరింది. జర్మనీని రాకట్టు పెట్టడమవుతుంది ... తీర్చడం కోసం ... దబ్బు పెట్టవలసివస్తుంది. జర్మన్ ఆర్థికజీవితం చితికిపోయి ... నియంత్రణ స్థాపనకు ... అన్నారు. బ్రిటన్, అమెరికా దారులు వదలటం జర్మనీ దేశీక్కుంటుకొని, అక్కడి ... చూచుకుంటున్నారో మార్షల్ ... రాజీ కుదిరేవరకు ...

"ఈ సమావేశం ... పోవచ్చునని, అయినప్పటికీ ... పై కూడా రాజీకి అవకాశం ... స్టాలిన్ నాతో చెప్పారు. విరామ ఓపికపట్టాలన్నారు. దీనివల్ల జరిగే సమావేశాల్లో సోవియట్ మార్పు ఉంటుందని ఆశిస్తున్నా" మార్షల్ అన్నాడు.

కాని, రాబోయే సమావేశం వుండగా ఓపిక మార్షలుకు కుదిరేవరకు వేచివుండడంతగని పరిస్థితులకు తగినచర్యలు తీసు... అన్నాడు.

పోట్స్‌డాం నిర్ణయాలను ... మరల ... మాస్కో ... నిపద్రావమంతూ ... తీసివేశాడు.

ఈ సమావేశంలో అందరి ... స్పష్టంగా తెలిసిందనీ, రాబోయే ... ఎవరివల్ల ఏలా ప్రవర్తించదగు ... అవుతుందని అన్నాడు.

"పట్టి అంగీకారంకోసం ... వదిలివేయకూడదు" అని అమెరికా తన వైఖరి మార్చుకో[...]

ఆంగ్లో అమెరికన్ కూ[టమి] మంచి కేంద్రమట

జర్మనీ రాజ్యాంగ నిర్మాణ[ం] గురించి మాట్లాడుతూ ఇలా అన్నా[డు]:

"బలమయిన కేంద్రప్రభుత్వం కావాలని సోవియటు కోరడం అలా జరిగితే నాజీ ప్రభుత్వం మరొకటి వస్తుంది. అందుకే అమెరికాకు అనుమానమున్నదనీ ... కేంద్ర ప్రజాప్రభుత్వం ఏర్పడితే ... తిరిగి ప్రజాతంత్ర పునర్నిర్మాణం ... తమ వంతుకుదిరిందని ... రాల్లో ... నిర్మించిన ప్రస్తుత ... నిరోధక వ్యవస్థ ... మార్షల్ ఇలా ...

... అమెరికా ఆర్థిక ప్రా... గురించి ... "జర్మనీని ఆర్థికంగా ... పోట్స్‌డాం నిర్ణయాల్లో ... ప్రకారం, వంతృప్తికరమైన ... సోవియటుకూడా మాతో ... మన్నాం. సోవియటు చేరకను దేశమంతటా కాకపోయినా, మా ... నయినా పోట్స్‌డాం నిర్ణయాన్ని జరపడం కోసం ఈ కూటమి ... అని ఈ సామ్రాజ్యవాది, పోట్స్‌డాం ... యాలవల్ల ఎక్కడలేని ...

అలా అంటూనే పోలెండు పడమ హద్దులను గురించీ, జర్మనీలోని ఉత్పత్తినుండి యుద్ధనష్టపరిహారాన్ని ... గురించి జరిగిన పోట్స్‌డాం ... లను ఖండించాడు.

తమ శత్రులను తిప్పిపుచ్చుకుంటూ మార్షల్ ప్రసంగం

వాషింగ్టన్, ఏప్రిల్ 28

అమెరికా విదేశాంగమంత్రి జార్జిమార్షల్ మాస్కో సమావేశంపై ఈవేళ రేడియో ఉపన్యాసంచేశాడు. ఆ సమావేశం పూర్తిగా జయప్రదం కాకపోవడానికి బాధ్యత అంతా సోవియటుదే అంటూ, సహజ సామ్రాజ్యవాద ధోరణిలో మాట్లాడాడు.

"జర్మనీలో బలమయిన కేంద్ర ప్రభుత్వాన్ని స్థాపించాలని సోవియటు పట్టుపట్టింది. అలా జరిగితే దేశం ఆర్థికంగా సర్వనాశనమవుతుంది," అని మార్షల్ వింతవాదన లేవదీశాడు.

వెనుకటి అగ్రరాజ్యాల నిర్ణయాల ప్రకారం జర్మనీలోని ప్రస్తుత ఉత్పత్తిలో

1—5—47 మే దే సందర్భంలో రాత్రి 8-30 గం॥

మాతేడు (సిప రాజుకా)

ఆంధ్ర ప్రజానాట్యమండలి రాష్ట్రదళం వారిచే

"చౌ చౌ" ప్రదర్శనము

1. సమ్మె భాగవతం, 2. టాటా, 3. ...ములు, 4. ... ధర్మమ్మ, 5. కష్టజీవి స్వప్నము మొదలైనవి.

గమనిక:- పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు ఎ. ...) గారి ఉపన్యాసం

Edited, Printed & Published by ...

END OF ISSUE